మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 24.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 349 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

శనివారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 7-21 వరకు. నక్షత్రం: రేవతి పగలు 1-48 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-57 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-42 నుంచి ఉదయం 7-23 వరకు. అమృతకాలం: పగలు 11-37 నుంచి పగలు 1-04 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ఈయూకు ట్రంప్ షాక్



దిగుమతి చేసుకునే వస్తువులపై 50 శాతం సుంకం విధింపు

› 8

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

## కాంగ్రెస్ టికెట్ల పేరిట వసూళ్లు.. 'భవిష్యత్తు' పేరిట దందాలు





# వసూల్ రాజాలు



నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషీట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యం బట్టబయలైంది. యంగ్ ఇండియన్ సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని ఆశచూపి సాగించిన వసూళ్ల పర్వం ప్రపంచానికి తెలిసిపోయింది. అధికారంలోకి రాక ముందే కాంగ్రెస్ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయింది. తెలంగాణ రాష్ట్రం స్కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారిందనే విషయం రుజువైంది.

-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### 'స్కాంగ్రెస్‌కు ఏటీఎంలా తెలంగాణ'

## రేవంత్ అవినీతి బట్టబయలు

- ఇప్పటికైనా కేంద్రం చర్యలు తీసుకుంటుందా?
- ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ డ్రామాలు
- దివ్యమైన రాష్ట్రాన్ని దివాలా తీయించిండ్రు
- కేసు నమోదు చేసి ఈడీ చేతులు దులుపుకోవద్దు
- కాళేశ్వరంలో అవినీతి ఎక్కడిదన్న తన మామ పద్మారెడ్డి మాటలతో రేవంత్ ఫ్యూజులు ఎగిరినయ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు
- నాడూ నేడూ రేవంత్ వసూళ్లు : ప్రశాంత్‌రెడ్డి
- పీసీసీ హోదాలో దోపిడీ.. సీఎం హోదాలో అవినీతి
- రేవంత్ రాజీనామా చెయ్ : ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

హైదరాబాద్ మే 23 (నమస్తే తెలంగాణ): తాము ఎప్పటి నుంచో చెప్తున్న విషయం ఈడీ చార్జిషీట్‌తో నిజమని రూఢీ అయిందని, తన పేరు ఈడీ చార్జిషీట్‌లో రావడంతో ప్రజల దృష్టి మరల్చేందుకు తెలంగాణ బ్యాగ్ మ్యాన్ రేవంత్ ఎత్తులు వేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తన అవినీతిపై ప్రజల్లో చర్చ జరగకుండా రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని శుక్రవారం ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. 'ఈడీ కేసు నమోదు తర్వాతైనా కేంద్రం చర్యలు తీసుకుంటుందా? లేదంటే అమృత్, ఆర్ఆర్ ట్యాక్స్, సివిల్ › 2వ పేజీలో

## కదులుతున్న 'నేషనల్ హెరాల్డ్' డొంక

### రేవంత్ ఆదేశాలతో నలుగురి విరాళాలు

### రాహుల్ గాంధీ కంపెనీకి చెల్లింపులు

### లిస్ట్‌లో షబ్బీర్‌అలీ, గాలి అనిల్, సుదర్శన్

### ఇండియా టుడే సంచలన వార్తా కథనం

**విరాళాలు ఇచ్చిన వారి జాబితా**

- గాలి అనిల్ కుమార్ రూ. 20 లక్షలు
- షబ్బీర్ అలీ రూ. 20 లక్షలు
- పీ సుదర్శన్ రూ. 15 లక్షలు
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ఓ వ్యక్తి రూ. 25 లక్షలు





- నెల వ్యవధిలోనే 80 లక్షల మేర ట్రాన్స్‌ఫర్
- రేవంత్‌తోపాటు చార్జిషీట్‌లో కర్ణాటక డీకే పేరు
- డీకే ద్వారా 'యంగ్ ఇండియన్'కు 2.5 కోట్లు
- డొనేషన్లిస్తేనే టికెట్లు, పదవులంటూ బేరాలు
- ఇవ్వకుంటే భవిష్యత్తు ఉండబోదని బెదిరింపు



**ప్రణాళికాబద్ధంగా చేసిన ఆర్థిక నేరమిది**

- ప్రమేయమున్న వారికి త్వరలో సమన్లు జారీ
- ఆధారాలు సేకరించాక అనుబంధ చార్జిషీట్
- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వర్గాల వెల్లడి



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో డొంక కదులుతున్నది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన నిందితులుగా ఉండగా, తాజాగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల పేర్లను ఈడీ తన చార్జిషీట్‌లో చేర్చడం సంచలనంగా మారింది. భారీ స్థాయిలో నిధుల దుర్వినియోగం, అక్రమంగా నగదు చేతులు మారినట్టు ఆరోపణలు ఉన్న ఈ కేసు చార్జిషీట్‌లో ప్రస్తావించిన వ్యక్తులకు త్వరలో నోటీసులు జారీ చేసి, విచారణకు పిలువనున్నట్టు ఈడీ వర్గాలు తెలిపాయి. నిందితులకు వ్యతిరేకంగా ఆధారాలు సేకరించి కోర్టులో అనుబంధ అఫిడవిట్‌ను కూడా దాఖలు చేయనున్నట్టు పేర్కొన్నాయి. ఈడీ చార్జిషీట్ నేపథ్యంలో.. కాంగ్రెస్ అధిష్ఠానం మెప్పు పొందడానికి రాష్ట్ర సీఎం, అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి 'వసూల్ రాజా' అవతారం ఎత్తారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఈడీ వర్గాలు, ఇంగ్లిష్ న్యూస్ వెబ్‌సైట్ 'ఇండియాటుడే' కథనం ఈ అనుమానాన్ని ధ్రువీకరిస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకులు › 2వ పేజీలో

## 44వ సారి ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ › 2



## కేసీఆరే మా నాయకుడు

- ఆయన నాయకత్వంతోనే తెలంగాణకు మేలు
- పార్టీలో ఎటువంటి గందరగోళమూ లేనే లేదు
- ఆ లేఖ నేను రాసిందే.. వ్యక్తిగత ఎజెండా లేదు
- ఉన్న పరిస్థితిని చెప్పిన.. ఇది ఎప్పుడూ జరిగేదే
- లేఖ ఎలా బయటకు వచ్చిందో నాకు తెల్వదు
- లేఖ లీకైందని కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్టు కాంగ్రెస్, బీజేపీ రాద్ధాంతం చేస్తున్నాయి
- ఆ పార్టీలతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు

హైదరాబాద్ మే 23 (నమస్తేతెలంగాణ): 'కేసీఆరే మా నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే ముందుకు సాగుతాం' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు. ఆమె రాసినట్టుగా చెప్తున్న లేఖపై కొన్ని రోజులుగా మీడియాలో జరుగుతున్న చర్చకు కవిత స్వయంగా తెరదించారు. పార్టీలో ఎలాంటి గందరగోళమూ లేదని నొక్కి చెప్పారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీ లేదని నిప్పులు చెరిగారు. ఈ నెల 16న అమెరికా పర్యటనకు వెళ్లిన కవిత శుక్రవారం హైదరాబాద్ చేరుకున్నారు. విమానాశ్రయంలో తెలంగాణ జాగృతి శ్రేణులు కవితకు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా విమానాశ్రయం బయట ఆమె మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్ మా దేవుడు. ఆయన నాయకత్వమే తెలంగాణకు రక్ష. వ్యక్తిగతంగా నాకు ఎలాంటి ఎజెండా లేదు. నా కొడుకు ఆదిత్య › 7వ పేజీలో

# సీఎం సోదరుల పేరుతో బెదిరింపు





మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ఎదుట తమ గోడు వెల్లబోసుకుంటున్న హైదరాబాద్‌కు చెందిన బాధిత పాలాది కళావతి కుటుంబం

### మా భూమి వారి పేరిట రాయాల్నట.. 3 ఎకరాలు ఫ్రీగా రిజిస్ట్రేషన్ చెయ్యాల్నట!

- పోలీసులే కిడ్నాప్ చేసి సంతకాలు పెట్టించిండ్రు
- నా కొడుకును పోలీసులు స్టేషన్‌లోనే కొట్టిండ్రు
- సీఎం అన్నదమ్ముల పేరు చెప్పి రెచ్చిపోతున్నరు
- ఎవరికి చెప్పినా చంపుతానని పోలీసుల ముందే కాంగ్రెస్ నేత రాఘవేందర్‌రాజు హెచ్చరిస్తున్నడు
- మానవ హక్కుల కమిషన్‌ను కలిసిన బాధితులు
- డీజీపీకి ఫిర్యాదు చేసినా ఆగని పోలీసు ఆగడాలు
- బెదిరించిన పోలీసులకే ఉత్తమ అవార్డులా?

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): పచ్చని పాలమూరు హత్యా రాజకీయాలకు వేదిక అవుతున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుల అండ చూసుకొని కొందరు కాంగ్రెస్ నాయకులు చెలరేగిపోతున్నారు. వారి దౌర్జన్యాలకు పోలీసులు సైతం వంతపాడటం మరింత విషాదం. హైదరాబాద్‌కు చెందిన పాలాది కళావతి కుటుంబాన్ని పోలీసులే బలవంతంగా తమ వాహనంలో తీసుకెళ్లి, చెప్పినట్టు వినకపోతే చంపేస్తామని స్టేషన్‌లోనే బెదిరించి దొంగ డాక్యుమెంట్లపై సంతకాలు చేయించుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ముఖ్యమంత్రి అన్నదమ్ముల అండ చూసుకొని మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నేత చలువగాలి రాఘవేందర్ రాజు తమను చంపేస్తామని పోలీసుల ముందే హెచ్చరిస్తున్నారని, స్థానిక పోలీసులు సైతం ఆయనకే వంతపాడుతున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని ఉన్నదని బాధితులు శుక్రవారం రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని › 5వ పేజీలో

## మా ఆదేశాలే బేఖాతరు చేస్తరా?

### కాంగ్రెస్ పెద్దల భూ కబ్జాకు పోలీసుల సహకారం › 5



- హైకోర్టు ధర్మాసనం తీవ్ర ఆగ్రహం
- సొంత విచక్షణ వద్దని స్పష్టీకరణ
- వైవీ స్వర్ణలత పిటిషన్‌పై విచారణ
- చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులకు ఆదేశం


## మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

మా ఐదుగురిలో ఎవరికిచ్చినా ఓకే!

అధిష్ఠానానికి మాదిగ ఎమ్మెల్యేల మరోలేఖ

- పదవులన్నీ మాలలకే ఇచ్చారని ఆగ్రహం
- 2 ఎంపీలు, ఒక ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం, స్పీకర్ పదవులు వారికే దక్కాయని మండిపాటు
- ముందుగా ఏప్రిల్‌లోనే మాదిగ ఎమ్మెల్యేల లేఖ
- ఆ తర్వాత లంబాడా, ఆదివాసీ ఎమ్మెల్యేలు
- మరోవైపు రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేల లేఖ
- వారి తరఫున వకాల్తాతో జానారెడ్డి ఇంకోలేఖ
- కాంగ్రెస్‌లో వరుసగా లేఖాస్త్రాల కలకలం

హైదరాబాద్, మే 23(నమస్తే తెలంగాణ): మంత్రి పదవి కోసం మాదిగ ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి మరో లేఖాస్త్రం సంధించారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు కచ్చితంగా ఒక పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. పదవులన్నీ మాలలకే ఇస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఐదుగురు మాదిగ ఎమ్మెల్యేలు (ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మందుల సామేలు, వేముల వీరేశం, తోట లక్ష్మీకాంతరావు, కవ్వంపల్లి సత్యనారాయణ) కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశారు. మంత్రివర్గ విస్తరణలో తమ ఐదుగురిలో ఎవరికి మంత్రి పదవి ఇచ్చినా సమ్మతమేనని స్పష్టంచేశారు. కానీ, ఎవరికో ఒకరికి కచ్చితంగా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. తాము › 6వ పేజీలో



**దామోదర, కడియం నికార్సైన మాదిగలు కానేకారు**

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మందుల సామేల్, అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్య › 6



కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పడగల్ కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన వడ్లను చూపిస్తూ ఆవేదన వ్యక్తంచేస్తున్న రైతు తాళ్లకల చిన్న రాజన్న

### తడిసిన వడ్లు కొనండి

- రోడ్డెక్కిన రైతులు.. ధాన్యం పారబోసి ధర్నాలు
- కేంద్రాల్లోనే వడ్లు మగ్గుతున్నయని ఆవేదన › 3

### 4 రోజుల పాటు వర్షాలు

- బంగాళాఖాతం, అరేబియా సముద్రాల్లో అల్పపీడనం
- 6 జిల్లాలకు ఎల్లో అలర్ట్ › 3

## తడిసిన వడ్లకు దిక్కెవరు?

- అకాల వర్షాలకు తడుస్తున్న ధాన్యం.. కొనుగోలు కేంద్రాల్లోనే మొలకలు
- తూకం వేయబోమంటున్న అధికారులు.. తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- నాడు భరోసా ఇచ్చిన కేసీఆర్.. తడిసిన వడ్లూ మద్దతు ధరకే కొనుగోలు
- ప్రస్తుతం అందుకు విరుద్ధంగా పరిస్థితి.. రైతుల గోస పట్టని సీఎం రేవంత్
- ప్రకటనలకే పరిమితమైన మంత్రి ఉత్తమ్.. అన్నదాతలు కన్నీరు మున్నీరు

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నది. కొనుగోలు కేంద్రాల్లోనే మొలకెత్తుతున్నది. అయినప్పటికీ రైతుల గోస పట్టించుకునేవారే లేరు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలుచేసే దిక్కులేదు. ఆ ధాన్యాన్ని తూకం వేసేందుకు అధికారులు ససేమిరా అంటున్నారు. 'నిబంధనల ప్రకారం తేమ 17 శాతంలోపు ఉంటేనే వడ్లు కాంట పెడుతం. లేదంటే ఎత్తేదే లేదు. మళ్లీ ఆరబెట్టి తీసుకురండి' అంటూ రైతులకు తెగేసి చెప్తున్నారు. దీంతో ఆరుగాలం › 3వ పేజీలో



## ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ఇప్పట్లో లేనట్టే!

- వెబ్ కౌన్సెలింగ్‌కు అనేక అడ్డంకులు
- ఫలితాల్లో వేగం.. సీట్ల భర్తీలో జాప్యం
- రెండు నెలలు ఆలస్యమయ్యే చాన్స్

**ఫీజుల సవరణ కోసమే**

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బీటెక్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీ మరింత ఆలస్యంకానున్నదా? విద్యార్థులు మరికొంత కాలం వేచిచూడాల్సిందేనా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. అధికారులు కూడా ఇదే విషయం నొక్కి చెప్తున్నారు. వెబ్ కౌన్సెలింగ్‌కు అనేక సమస్యలు అడ్డంకిగా మారాయి. అఫిలియేషన్లు, ఫీజుల ఖరారు, జోసా కౌన్సెలింగ్‌లు వంటివి అడ్డుగా నిలిచాయి. ఇవన్నీ చూస్తుంటే జూన్ దాటినా కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీట్ల భర్తీ ఆలస్యమైతే తరగతుల నిర్వహణ ఆలస్యమవుతుంది. రాష్ట్రంలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించారు. మే 11న ఫలితాలు విడుదలయ్యాయి. ఈసారి ఎప్‌సెట్ ఫలితాలను జెట్‌స్పీడ్‌తో విడుదల చేశారు. కానీ సీట్ల భర్తీలో, వెబ్ కౌన్సెలింగ్ ఆ వేగం లోపించింది. తాజా పరిస్థితి › 2వ పేజీలో